# ★ కురూపి ★

చాలారోజులనుండి తను పొదుగుతున్న గ్రుడ్లు వరుసగా పిల్లలు అవుతూ ఉంటే తల్లి బాతుకు ఎంతో ఆనందము కలిగింది. కాని ఒక గ్రుడ్డుమాత్రము పిల్లగా మారకుండా విసుగు కలిగించినా కన్నకడుపు అవడంవల్ల దానిని పొదుగుతూ కూర్చుండేది. చివరికి మిగిలిన గ్రుడ్డు మిగతా వాటికంటె పెద్దది అవడంవల్ల తోటిబాతులు అది తన జాతిది కాదని ఆగ్రుడ్డును పగలగొట్టి వేయమని సలహా యిస్తుండేవి తల్లి బాతుకు. ససేమిరా నేనా పని చేయలేను. 'అది నాకడుపున పుట్టిందే' అని వాదిస్తుండేది తల్లి బాతు.

కష్టము ఫలించింది. కొన్నిరోజులకు ఆగ్రుడ్డును పగలగొట్టుకొని ఒక బాతుపిల్ల బయటికి వచ్చింది. పిల్ల బయటకు వచ్చినందుకు తల్లికి సంతోషము కలిగినా మిగతా వాటికంటె పెద్దదిగాను అనాకారిగాను ఉండడంవల్ల అందరూ అన్నట్టు నిజంగా అది తనసంతతేనా అని సంశయం కలిగేది. కాని తనకుతాను సంబాళించుకొనేది "కడుపున పుట్టినవారందరూ ఒకలాగే ఉంటారా?" అని.

అందరిపిల్లలకంటె తన పిల్లలు తెలివిగలవాళ్లు, అందమైనవాళ్లు అని లోకంఅంతా పొగడాలని తల్లిబాతు ఎంతో తాపత్రయ పడుతూ ఉండేది. అది తన పిల్లల్ని వెంట పెట్టుకొని చిన్న చిన్న పురుగుల్ని, చేపల్ని తినడం, నీటిలో యీదడం నేర్పుతుండేది. ఆఖరిపిల్ల మిగతావాటికంటె బహునేర్పరితనంగా మెలుగుతూ ఉంటే కు'రూపి' అయితే మాత్రం ఏం? నాపిల్ల అందరికంటె గొప్పది అవుతుంది. అని సంతోషించేది తల్లి బాతు.

## రావి జయలక్ష్మి

కాని పిల్లమట్టుకు చాలా బాధ పడుతూఉండేది. తోటిబాతులు వాటిపిల్లలు 'కురూపి' అని పిలిచి దగ్గరకు రానిచ్చేవికావు. చివరకు తోబుట్టువులుకూడ దగ్గరకు రానిచ్చేవికావు. కాని తల్లినిచూచు కొని కష్టాలుమరచి దానిరెక్కల్లో చల్లగా నిద్రపోతూఉండేది మన 'కురూపి'.

'కురూపి'కి రోజురోజూ తిట్లు బాతులు పొడవటం ఎక్కువై పోయింది. కనీసం తల్లికూడ వాటిని ఏమీ అనలేకపోయేసరికి దానికి దుఃఖం ఎక్కువై పోయింది. ఒకనాటి రాత్రి తల్లితోకూడ చెప్పకుండా ఒంటరిగా దగ్గర అడవిలోఉన్న ఒక కొలనులోకి వెళ్ళిపోయింది.

ఆ కొలనులో ఉన్న బాతులు మన 'కురూపి'ని చూసి అసహ్యించుకున్నా దాని నమ్రతకు దయగలిగి వాటితో తిరగనిచ్చేవి. కొన్నాళ్లు వాటితో ఉంటే అదికూడ అందముగా తయారవ వచ్చునని ధైర్యం చెప్పేవి.

ఆనాడు మామూలుగా 'కురూపి' అన్ని బాతులతో ఆనందముగా ఆడుకుంటూఉండగా నాలుగైదు తుపాకికాల్పులు వినిపించాయి. ఆ శబ్దానికి భయపడి కదలలేక కళ్లుమూసి కళ్లుతెరచేలోగా తనచుట్టూ ఉన్న బాతులన్నీ చచ్చిపడిఉన్నాయి. కొన్ని పారిపోయినాయి. కాని దాన్నెవరూ చంపలేదు. అందుకు కారణం? తను కురూపిగా ఉండడమే అని ఊహించుకుంది.

ఆ కొలనుజీవితం ప్రమాదం అని తెలుసుకుంది కురూపి. అక్కడనుండి యింకొక కొలనుకు ప్రయాణం కట్టింది. చాలా దూరం ప్రయాణం చేయడంవల్ల అలసిపోయింది. సమీపంలో ఒక పాడుపడిన గుడిసె ఒక్కటి ఉంటే అక్కడికి వెళ్ళింది తలదాచుకొన దానికి. ఇంతలో, నేస్తాలైన ఒక్క కుక్క, పిల్లి ఒక్కసారి దానిమీదికి

# కురూపి

దుమికినాయి చరిపటానికి. ఈరోజుతో సరి అని భయంతో కళ్లుమూసుకుంది కురూపి. ఆశ్చర్యం! కళ్లు తెరచి చూసేసరికి "చూడ్డానికే అసహ్యంగా ఉంది, దానిమాంసం ఎంత చేదుగా ఉంటుందో." అనుకుంటూ వెళ్ళి పోతున్నాయి నేస్తాలు. రక్షింపబడి నందుకు సంతోషించినా "హుం, కురూపిని. కర్కశ శత్రువులకు కూడా పనికిరాకుండా పోయాను,"

విచారంతో ముందుకు ప్రయాణం సాగించి ఒకపెద్ద సరోవరం చేరుకుంది.

ఆ కొలనుపరిసరాలు చాల నిశ్శబ్దంగా ఉన్నాయి. చుట్టూ చెట్లు గుబురుగా ఉన్నాయి. అక్కడ కొన్నాళ్లు ఆనందంగా గడిపింది మనకురూపి. కాని ఒకనాడు దగ్గర ఊరునుంచి కొందరు పిల్లలు వచ్చారు ఆడుకోడానికి. ఆ పిల్లలు అని మన కురూపిని చూసేసరికి వెంట పడ్డారు పట్టుకోడానికి. వాళ్లు అదిగో కొత్తదిహంస అక్కడవుండే మూడిటి కంటె కూడా ఎంచక్కా ఉంది. అంటూ తరుముతూ ఉంటే మరి కురూపికి ఆనందం ఆశ్చర్యం కలగాయి. తనని చూసే అనుకుంటున్నారు ఆ పిల్లలు తను కురూపి కదా వాళ్లెందుకు అలా పొగుడ్తున్నారో అనుకుంది. వాళ్లుతనకోసం వెంట పడుతూ ఉంటే ఎంతో ఆనందం కలిగింది అంతే అంతసట్లు వాళ్లను ఎంతో శ్రమపెట్టింది తను కూడ అలసిపోయింది

"రంగుల రంగడు"

—ఫొటో. నాగం కామేశ్వరరావు, రాజమండ్రి.



# సమయస్ఫూర్తి

అన్నయ్య ప్రొద్దుటి నుంచి స్నేహితుల్తో తెగ కబుర్లు చెబుతున్నాడు. అమ్మ, అన్నానికి కన్నుని ఎంత పిల్చినా ఆ 'నాద' నుండి లేచి రావటల్లేదు.

"అబ్బాయ్! చూడు పాప నీ పుస్తకం తీసి చింపుతున్నట్టుంది.." అంది అమ్మ.

"నా పుస్తకమా...ఎందుకు తీసింది? చింపేసింది!..." అంటూ కబుర్లు విడిచిపెట్టి కంగారుగా లేచి లోపల కొచ్చాడు. వాడికి ఇంట్లోని ఏదైనా లెక్కలేదు కాని వాడి పుస్తకాలు ముట్టుకుంటే చాలు చంపేస్తాడు. తీరా వచ్చిచూస్తే అది ఏదో పనికిరాని పుస్తకం, అది అన్నయ్యకి ఏమీ సంబంధంలేని పుస్తకం.

"ఏంరా! ఇకనైనా అన్నానికి లేస్తావా లేదా. ఏమిటా కబుర్లు? దేనికైనా ఓ అంతూదరీ ఉండాలి. ప్రొద్దుటినుంచి వాగినవాకళ్ళు వాగినట్లున్నావ్." అని నెమ్మదిగా చివాట్లు పెట్టింది అమ్మ.

చామర్తి సావిత్రి

—అప్పటికాని అన్నయ్య స్నేహితుల్ని విడిచిపెట్టలేదు. అన్నయ్య కాళ్ళు కడుక్కుంటుండగానే "సుబ్బారావుగారూ" అంటూ ఎవరో పిల్చారు. మళ్ళీ అన్నయ్యకోసం ఎవరో వచ్చారు. ఇంక ఈ వాళ్ళకి తెములదేమో అని భయపడింది అమ్మ.

"శాస్త్రిగారూ! రండి రండి!" అంటూ ఆయన్ని లోపలికి తీసుకొచ్చి ఆయనకు కూడా అన్నం పెట్టించమన్నాడు అన్నయ్య.

ఆ వచ్చిన శాస్త్రిగారు కూడ సాహిత్యపు మనిషేనని అన్నయ్య, ఆయన మాట్లాడుకోవటంలో గ్రహించాను. అన్నయ్య తనకు అవకాశం దొరికితే వదలిపెట్టడు. వాక్యాన్ని ఎన్నిరకాలుగా విరిచి అతికి అంతం లేనట్లు అన్నయ్య చెప్పాడు.

నేటి రచనలు పెక్కింటిలో తెలుగుతనం ఉండటంలేదని, నానుడులూ జాతీయాలు వట్టినే పుట్టినవి కావని వాటి వెనక ఎంతో చిత్రమైన చరిత్రలున్నాయని అంటూ ఇలా చెప్పాడు:

"వెనక మాలమ్మగారు గాలి వానా వస్తే కథ లేదనేది. గాలి వానా వస్తే కథలేకపోవడ మేమిటని అడిగాడు. దానికో కథ ఉందిలే అంత ఆపేక" అన్నారు శాస్త్రిగారు.

"అక్కథ ఏమిటో చెప్పరూ..." అడిగాను నేను ఒకవంక మా అన్నయ్య ఏమంటాడో అని అతడు దూరంగా చూస్తూ.

"వెనక ఓ గొప్ప ధనవంతుడు సాహిత్యప్రియుడైన ఓ రాజు ఉండే వాడు. అతనికి కథలంటే [illegible]. కథలువింటూ ని[illegible] కూడ

---

...ఒక్కసారి వాళ్లకు దూరంగా ...ము నీటిలో కూర్చుంది. ఆశ్చర్యం, ...ప్రక్కన హంస ఒకటి వచ్చింది ...రాలు. నీడనీళ్లలో పడింది. చుట్టూ ...సుకుంది. ఊహుఁ. ఎవ్వరూ ... మళ్ళా నీళ్లలోకి చూసింది. ... తాను నమ్మలేకపోయింది. ...నీడ! ఎంత అందముగా ... తన నీడ. ఆఁ అయితే ఆపిల్ల...ట్లు నిజంగా తాను మరాళ...వలె! ఈసారి ఎక్కడలేని ...రెక్కలలో కలిగింది. ...దముతో నాట్యము చేసింది. ...గల గట్టిగా అరిచింది. దానికి ...లుగా ఆ విశాల సరోవరము నుండి కొన్ని హంసలు అరిచినట్లు వినిపించింది. ఆనందముతో ఒక్కసారి బలముకొద్దీ పైకి ఎగిరి వాటిని కలుసుకుంది. అవి దానిని ఆదరించి వాటిలో కలుపుకున్నాయి. చెప్పలేని ఆనందముతో 'నేను కురూపిని కాను, అందాల హంసను' అని వాటితో ఆకాశములో ఎగురుతూ ఉంటే క్రిందనుండి 'అదిగో! నాలుగు హంసలు ఎగిరిపోతున్నాయి. అబ్బ! కొత్తహంస ఎంత బాగుంది' అని ఎగురుతున్న తన వైపు చూస్తున్న పిల్లలని దీవిస్తూ ఎగిరిపోయింది మన కురూపి... కాదు. అందాలరాణి.